ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 26 జులై, 2024 | పేజీలు : 5

## దేశవ్యాప్తంగా మొక్కలు నాటండి



**ప్రజాపక్షం /శ్రీరాంపూర్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన వృక్షారోపన్ అభియాన్ 2024లో భాగంగా గురువారం కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి  దేశవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ధన్ బాద్ నుండి శ్రీకారం చుట్టారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం సైతం 75వ వనమహోత్సవం కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా చేపడుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి వనమహోత్సవం 2024 లో భాగంగా ఆర్కె 5 గని ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎరియా జనరల్ మేనేజర్ బి సంజీవ రెడ్డి తలపెట్టారు. ముఖ్య అతిథి మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ సభావత్ మోతిలాల్ తో కలిసి ఏరియా జిఎం మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈసారి ఏరియా వ్యాప్తంగా 20,750 మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, అందులో భాగంగా 7,200 మొక్కలు శ్రీరాంపూర్ పరిసర ప్రాంతాల వారికి పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు రాధా కుమారి, ఎఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్,ఆర్కె 5,6 ఏజెంట్ ఎ.వి. రెడ్డి, ఆర్కె 7 గ్రూప్ గని ఏజెంట్ రాముడు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సోషల్ పోలీస్...!సామాజిక మాధ్యమాల సద్వినియోగం




**ప్రజాపక్షం/ఇచ్చోడ:** ఆదిలాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం వినూత్నంగా స్పందిస్తున్నారు. నేరాలు, ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు సోషల్ మీడియాను వేదిక చేసుకుంటున్నారు. తమ వాట్సాప్ స్టేటస్, డీపీలను సద్వినియోగం చేసుకుంటున్నారు. హోం ర్డు నుంచి ఎస్పీ వరకు వివిధ అంశాలపై స్టేటస్ పెడుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించే విషయంలో పోలీస్ అధికారులు నిరంతరం శ్రమిస్తున్నారు. అక్రమాలు, అన్యాయాలు, మోసాలతో పాటు రోడ్డు భద్రత విషయంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్యం పర్చేందుకు రకరకాల మార్గాలను ఎంచుకుంటున్నారు. ప్రస్తుతం మారుమూల గ్రామాలకు సైతం సాంకేతిక పరిజ్ఞానం విస్తరించిన నేపథ్యంలో సులభంగా ప్రజలకు అన్ని విషయాలు తెలిసే అవకాశం ఏర్పడింది. దీంతో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆదేశాల మేరకు సామాజిక మాధ్యమాలను సద్వినియోగం చేసుకుంటోంది.

**అందరికి స్మార్ట్ ఫోన్లు..**

ప్రస్తుతం ప్రతి కుటుంబంలో ఇద్దరికి లేదా ముగ్గురు చొప్పున స్మార్ట్ ఫోన్లు వాడుతున్నారు. ఆన్‌లైన్ బ్యాకింగ్ సేవలను వినియోగించు కుంటు న్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కొద్ది సైబర్ నేరాలు కూడా అదే రీతిలో పెరుగుతున్నాయి. నిత్యం ఎక్కడో ఒక చోట సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి వినియోగదారులు మోసాలకు గురవుతున్న సంఘటనలు కోకొల్లాలు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకునే సంద ర్భంలో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. తమకు వచ్చిన మెస్సేజ్ నిజమో కాదో ధృవీకరించుకోకుండా చాలా మంది వాటిని క్లిక్ చేసి మోసపో తున్నారు. ఈ నేపథ్యంలో అదే సామాజిక మాధ్యమాలే వేదికగా పోలీసులు ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి, బ్యాంక్ అకౌంట్, ఆధార్, డెబిట్ కార్డులోని చివరి 6 డిజిట్ నంబర్లు, పిన్ నంబర్ వంటి వివరాలను అడిగితే చెప్పొదంటూ, ఏదైనా లింక్ పంపితే లాగిన్ కాకూదని చెబుతూ పోస్టులు పెడుతూ చైతన్యం పర్చుతున్నారు. వివిధ వాట్సాప్ గ్రూప్‌లలోనూ వాటిని షేర్ చేస్తున్నారు. ఫెస్ బుక్‌లో డిస్ట్రిక్ పోలీస్ పేజీలో విస్తృతమైన పోస్టులు పెడుతూ ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తున్నారు.




**పెడుతున్న పోస్టులు....**

* ఉమ్మడి జిల్లాలో ఇటివల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

* అపరిచిత వ్యక్తులు మీకు ఫోన్ చేసి, మీ అకౌంట్ వివరాలు లేదా డెబిట్ కార్డు వివరాలు... ఫోన్ పే, గూగుల్ పే, పేమెంట్ అప్లికేషన్ వివరాలు అడిగిన వారు సంబంధిత లింక్ ఏదైఆన క్లిక్ చేయమన్న చేయకూడదు.

* మద్యం సేవించి వాహనం నడుపకండి. మీ ప్రాణాల మాదికి తెచ్చుకోకండి. నీ మీద నీ జీవితమే కాదు... మొత్తం కుటుంబ సభ్యులు జీవితాలు ఆధారపడి ఉన్నాయి.

**ప్రజలను అప్రమత్తం చేయడానికే...**

గుగ్లోత్ నరేశ్ ఎస్ఐ ఇచ్చోడ (పోటో: 25ఇచ్చోడ01 డీ)

రోడ్డు భద్రత నియమాలు, నిషేధిత గుట్కా, గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న ఆఘాయిత్యాలపై ప్రజలకు వివిధ పద్ధతుల్లో అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలకు అర్థ మయ్యే విధంగా సోషల్ మీడియాలో స్టేటస్‌లను పోస్ట్ పెడుతున్నాం. తక్కువ సయమంలో ఎక్కువ మందికి మా సందేశాలు చేరుతున్నాయి. వీటిని చాలా మంది చూస్తూ లైక్‌లు కొడుతూ, కామెంట్లు కూడా పెడు తున్నారు. ఇది కూడా ఫ్రెండ్లీ పోలీస్‌లో భాగమే.




# ఉద్యమంలా వనమహోత్సవాన్ని చేపట్టాలి

### కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం కరీంనగర్ జడ్పీ క్వార్టర్ల సముదాయంలోని సమావేశ మందిరంలో వన మహోత్సవ కార్యక్రమంపై జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. డిఆర్‌డిఓ, అటవీ, ఎక్సైజ్, ఆర్అండ్‌బి, పలు శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, వన మహోత్సవంలో విధించిన లక్ష్యాన్ని వారం రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్ నుంచి ప్రతి రోజు ఉన్నతాధికారులు దీనిపై సమీక్ష నిర్వహిస్తున్నారని, ఇది గమనించి అధికారులు ముందుకెళ్లాలని పేర్కొన్నారు. వారం రోజుల్లోగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ మేరకు ప్లాన్ చేసుకుని ముందుకెళ్లాలని, అలసత్వం వహించవద్దని పేర్కొన్నారు. రహదారుల వెంట రైతు వేదికల్లో అంగన్‌వాడీ సెంటర్లు, గ్రామాల్లో మొక్కలు విస్తృతంగా నాటాలని సూచించారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.

**పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి   కలెక్టర్**

గ్రామాలు, పట్టణాలు అందంగా తీర్చిదిద్దడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అద్భుతమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం జడ్పీ క్వార్టర్ల సముదాయంలోని సమావేశ మందిరంలో జరిగిన పారిశుద్ధ్య కార్మికుల క్షేమం, గౌరవం అనే కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆరోగ్య బీమా కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నామని , స్థానిక సంస్థల నిధుల నుంచి ఆరోగ్య బీమా చేస్తామని తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో మన గ్రామాలు, పట్టణాలు, వీధులు పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. వారికి ఆరోగ్య బీమా స్థానిక సంస్థల నిధుల నుంచి కల్పించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్మికులు రక్షణ కవచాలను ధరించి పని చేయాలని, ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ బాలామణి, యూనిసెఫ్ స్టేట్ ప్రతినిధి ఫణిందర్ కుమార్, డిపిఓ రవీందర్, డీఆర్డీవో శ్రీధర్, యూనిసెఫ్ జిల్లా కో ఆర్డినేటర్ కిషన్ స్వామి, ఎస్ఎస్ఎన్ వేణు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఉద్యానవనాధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, పలువురు అధికారులు, పంచాయతీ కార్యదర్శులున్నారు.

# సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అన్ని రకాల చర్యలు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** సీజనల్ వ్యాధులు వ్యాపించ కుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల వ్యాపించ కుండా తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మంగళ, శుక్రవారాల్లో తప్పనిసరిగా డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కాలానుగుణ వ్యాధులైన డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించకుండా గ్రామీన పట్టణ ప్రాంతాల్లో పకడ్బందీగా పారిశుద్ధ్యాన్ని నిర్వహించాలన్నారు. దోమలు, వ్యాపించకుండా ఉండేందుకు అన్ని ప్రాంతాలలో ఫాగింగ్ నిర్వహించి, దోమ నివారణ రసాయనాలను పిచికారి చేయాలని ఆదేశించరు.నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేసి దోమల వృద్ధిని అరికట్టాలన్నారు. ప్రతిరోజు ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలతో గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సర్వేలు నిర్వహించి,ఇండ్లలో నీరు నిల్వ ఉన్నట్లు గుర్తిస్తే వాటిని తొలగింపజేయాలని తెలిపారు.రెండో విడత ఫీవర్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అన్ని విద్యాసంస్థల్లో ఫీవర్ సర్వేలను, ఫాగింగ్ చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్వో ధన్‌రాజ్, జెడ్పి సీఈవో గోవింద్, డీఈవో రవీందర్ రెడ్డి, పంచాయతీ రాజ్, వైద్య శాఖ అధికారులు,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్ అభినందనీయం



**ప్రజాపక్షం / చందుర్తి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి వైపు పయనింపజేసేట్లు ఉందని బిజెపి సిరిసిల్ల జిల్లా ఉపాధ్యాక్షుడు సిరికొండ శ్రీనివాస్, చందుర్తి మండల అధ్యక్షుడు పోంచేట్టి రాకేష్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కేంద్ర బడ్జెట్పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ సర్కారు ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి ఏ ఒక్కటి కూడా అమలు పరచలేదని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం జనం సంవత్సరాల తరబడి ఎదురు చూసినా ఏ ఒక్కరికి చందుర్తి మండలంలో ఇల్లు మంజూరు కాలేదని అన్నారు. మూడు ఎకరాల భూమి కోసం దళితులు కూడా ఎదురుచూశారని ఆ వాగ్దానం కూడా నెరవేరలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి ఏడు నెలలు దాటినా కేవలం ఉచిత బస్సు తప్ప ఇప్పటి వరకు చేసిందేమి లేదన్నారు. రైతు రుణమాఫీలో అనేక మంది ఇప్పటి కి రుణమాఫీ కాకపోవడం వల్ల రైతులు బ్యాంకుల చుట్టు తిరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు సముచిత స్థానం ఇచ్చారని అన్నారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర సర్కారు ప్రతి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పయనింపజేసేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి, నాయకులు పెరుక గంగరాజు, చింతకుంట సాగర్, లక్కర్సు శశికుమార్, గొంటి రాజు, మేడిశెట్టి శ్రీహరి, నేతికుంట బాలరాజు, బొంబొతుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీలో ప్రవేశానికి ప్రత్యేక అవకాశం

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** ఇంటర్ ఉత్తీర్ణులై ఇప్పటి వరకు డిగ్రీలో చేరని విద్యార్థులకు ప్రభుత్వం మరోసారి ప్రత్యేక అవకాశం కల్పించినట్లు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. డి.లక్ష్మి నరసింహం తెలిపారు. ఈ నెల 25 నుండి ఆగస్ట్ 2 వరకు విద్యార్థులు దోస్త్ లో నమోదు చేసుకొని డిగ్రీలో ప్రవేశాలు పొందవచ్చన్నారు. కాబట్టి ఇంటర్ ఉత్తీర్ణులై ఇప్పటి వరకు డిగ్రీలో చేరని విద్యార్థులు, ఇప్పటి వరకు ఏ కళాశాలలో సీటు లభించని విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు విద్యార్థులు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్ లైన్ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. వివరాలకు 7013607011, 9440194179 నెంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు.

## పసుపు బోర్డు ఏర్పాటుపై అదే వివక్ష



**ప్రజాపక్షం/మాక్లూర్ :** స్వయంగా ప్రదాన మంత్రితో పసుపుబోర్డు ఏర్పాటుపై ప్రకటన చేయించిన జిల్లా ఎంపి అరవింద్, ఎమ్మెల్యేలు రాకేష్‌రెడ్డిలు పసుపు బోర్డుకు నిదులు తీసుకురావడంలో విఫలమయ్యారని, మొన్నటి యూనియన్ బడ్జెట్‌లో నిధుల గురించి ప్రస్తావన లేకపోవడం జిల్లా రైతులకు తీవ్ర నిరాశ కలిగించింది అని దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ జిల్లా బిజెపి నాయకులు, ఎంపి, ఎమ్మెల్యేలు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు ఆలూరు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు చేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుతారని, అసెంబ్లీతోపాటు, పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిస్తే జిల్లా ప్రజలకు వారు చేసింది గుండు సున్నా అని పేర్కొన్నారు. ప్రజలు, రైతులు తిరుగుబాటు చేయకముందే జిల్లా అభివృద్ధికి, పసుపు బోర్డు ఏర్పాటుకు తగిన నిదులు మంజూరు చేసే విధంగా బిజెపి అగ్ర నాయకత్వం మీద ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐఎస్ఓ గుర్తింపు



**ప్రజాపక్షం/బాన్సువాడ :** బాన్సువాడ ఎస్ఆర్ఎన్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రతిష్టాత్మకమైన ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శివయ్య గురువారం కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ కు ఐఎస్ఓ ధృవపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలోనే అటానమస్, ఎన్‌సిసి విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవలన్నారు. కళాశాలలో 27 రకాల కోర్సులను పిజి కోర్సులను ప్రారంభించడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పరిశోధన పరమైన ఫలితాలు అందేలా ఉన్నాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గంగాధర్, ముస్లఫా, అధ్యాపక బృందం, పోతురాజు శ్రీనివాస్, శంకర్‌రావు, అబ్బయ్య, బాలరాజు, వినయ్, చిరంజీవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వెలగని విద్యుత్ దీపాలు

**ప్రజాపక్షం/చందుర్తి :** చందుర్తి మండల కేంద్రంలోని వీధుల్లో విద్యుత్‌దీపాలు వెలగకపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని ప్రధాన కూడలి గచ్చు బావి వద్ద ఏర్పాటు చేసిన హైమస్ లైట్లు వెలగకపోయినా పట్టించుకునే వారే కరువయ్యారని కాలనీ వాసులు అన్నారు. రాత్రివేళలో కుక్కల బెడద ఎక్కువ అవుతుందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు, పాదాచారుల వెంట పడుతున్నాయని అన్నారు. ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయని అందుకే పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలోని అన్ని వీధుల్లో విద్యుత్ దీపాలు వెలిగేటట్లుగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్‌ప్రతినిధి:** సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు గురువారం నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు వరంగల్ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చిన వెంటనే సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్న ఇప్పటివరకు ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసనగా రెబ్బెన మండలం లోని కస్తూర్బా పాఠశాలలో సమగ్ర శిక్ష ఉద్యోగులు మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు దేవేందర్, రాజేష్, సత్యనారాయణ, మహేశ్వర్, సిసిఒ భాగ్యలక్ష్మి, కస్తూర్బా రెబ్బెన పాఠశాల ప్రత్యేక అధికారిణి పద్మ, కస్తూర్బా పిజిసిఆర్‌టి, సిఆర్‌టి, పిఇటి, అకౌంటెంట్, ఎఎన్ఎం, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటికీ మొక్కల పంపిణీ



**ప్రజాపక్షం/చొప్పదండి:** వన మహోత్సవంలో భాగంగా గురువారం చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డులో ప్రజలకు స్థానిక కౌన్సిలర్ పెరమాండ్ల మానస గంగయ్య గౌడ్ ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా కౌన్సిలర్ మానస మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల మానవ మనుగడ కొనసాగుతుందన్నారు. తీసుకున్న ప్రతి మొక్క బ్రతికే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు తీరని నష్టం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు సంబంధించిన లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలను బ్యాక్‌లాగ్ చేసి మరల ఆ పోస్టులను ఎస్సీ ఎస్టీలచే భర్తీ చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మీసాల మల్లిక్ అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎస్సీ ఎస్టీల యొక్క లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలను ఓపెన్ కేటగిరీ వారికి బదలాయించే విధంగా స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి జిల్లా అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి అన్ని జిల్లాల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు తూట్లు పొడుస్తున్నారని, ఈ విషయమై ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు మీసాల మల్లిక్ తెలిపారు.

## నగర అభివృద్ధికి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ 10 కోట్లు కేటాయింపు

**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి :** నగర అభివృద్ధిలో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 10 కోట్లను ప్రకటించడం సంతోషకరమైన విషయమని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు అన్నారు. ఈ మేరకు ప్రజాపక్షంకు ప్రకటనలో తెలిపారు. ఈ ఫండ్‌తో నగరంలోని అన్ని ప్రాంతాలలో రోడ్లు బాగు చేయడం, కొత్తగా డ్రైనేజీలు, కల్వర్టులు నిర్మించడం కోసం సుమారు 6.25 కోట్లు విద్యార్థుల కోసం ప్రభుత్వ స్కూల్, కాలేజీలలో అదనపు తరగతులు, మరుగుదొడ్ల నిర్మాణాల కోసం సుమారు 1.30 కోట్లు ఇవ్వటం జరిగిందని, అన్ని కలిపి సుమారు 7.55 కోట్లు మంజూరు చేశామని, మిగిలిన వాటిని నగరంలోని మంచినీటి వ్యవస్థ కోసం కేటాయించామని, 10 కోట్లను మంజూరు చేసిన సిఎంకు, దీని కోసం కృషి చేసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు నగర ఇన్‌చార్జి మహ్మద్ అలీ షబ్బీర, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, నగర ప్రజలు కాంగ్రెస్ నాయకుల తరపున అందరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## మిగిలిపోయిన సీట్ల భర్తీకి గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**ప్రజాపక్షం/నందిపేట్ :** నిజామాబాద్ జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ఉంటాయని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26న ధర్మారం లో ఉన్న బాలికల గురుకుల కళాశాలలో, 27న భిక్కనూరులో బాలురకు కౌన్సిలింగ్ స్పాట్ అడ్మిషన్లు ఉదయం 10 గంటలకు ఉంటాయని అన్నారు. ప్రవేశం కొరకు విద్యార్థులు ఈ సంవత్సరం మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులు అయినవారు అర్హులని ఆసక్తి ఉన్నవారు హాజరు కావాలని ఆయన కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కొత్తపల్లి మండల కార్యవర్గ సమావేశం చింతకుంటలోని ఎస్‌విఆర్ గార్డెన్‌లో మండల అధ్యక్షుడు రతన్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ హాజరై మాట్లాడారు. మండలంలో ఎంపిడివో, తహసీల్దార్ కార్యాలయాలు తదితర పరిపాలన సంబంధించిన ఆఫీసులన్నీ మండల కేంద్రంలో కాకుండా జిల్లా కేంద్రంలో ఉండడం కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, వెంటనే మండల కేంద్రంలో అన్ని ఆఫీసులు ఏర్పాటు చేయాలని మండల కార్యవర్గం డిమాండ్ చేసింది. బిజెపి నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడానికి అందరూ కృషి చేయాలన్నారు. మండల ప్రధాన కార్యదర్శులు వేముల అనిల్ కుమార్, కోమటిరెడ్డి అంజనీకుమార్, బావుపేట మాజీ సర్పంచ్ కడారి శాంతా శ్రీనివాస్, జిల్లా నాయకులు జిట్టవేని రేణు, కుంట తిరుపతి, రంజిత్,పాల్గొన్నారు.

## క్వీన్స్‌ల్యాండ్ తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షునిగా నరేందర్



**ప్రజాపక్షం/గంగాధర:** క్వీన్స్‌ల్యాండ్ (ఆస్ట్రేలియా) తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షునిగా గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చొల్లూరి నరేందర్, అదే గ్రామానికి చెందిన బచ్చు దయాకర్‌ను కార్యదర్శిగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం క్వీన్స్‌ల్యాండ్‌లో తెలంగాణ అసోసియేషన వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్ద ఎత్తున అసోసియేషన్ సభ్యులు పాల్గొని గత సంవత్సరం కార్యకలాపాలపై సమీక్షించి అనంతరం ఎన్నికల కమిటీ 2024 2026 కాలానికి కార్యనిర్వాహక కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ గ్రామానికి చెందిన వారు అధ్యక్షునిగా, కార్యదర్శిగా ఎన్నుకోబడడంతో కాచిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఎన్నికైన నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

# వృత్తి శిక్షణ తీసుకున్న మహిళలకు వ్రాత పరీక్షలు



**ప్రజాపక్షం / నస్పూర్ :** శ్రీరాంపూర్ కాలనీ లోని సిఇ ఆర్ క్లబ్, నస్పూర్ కాలనీలోని సేవా భవన్ లో సింగ రేణి సేవా సమితి వారి ఆధ్వర్యంలో 202324 ఆర్థిక సంవత్సరంలో టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటిషన్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ తీసుకున్న మహిళ అభ్యర్థులకు వ్రాత పరీక్షలు నిర్వ హించారు. వృత్తి శిక్షణ తీసుకున్న మహిళలు 477 మందికి గాను 362 మందికి గురువారం రాత పరీక్ష లలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా సేవా అధ్యక్షురాలు రాధాకుమారి సంజీవరెడ్డి హాజరైనారు. నేర్చుకున్న కోర్సులలో వారి యొక్క నైపుణ్యం పరీక్షల ద్వారా తెలుస్తుందని, తమ కాళ్ళ మీద తాము నిలబడడానికి ఉపయోగ పడుతాయని, అలాగే ఉపాధి పొంది నలుగురికి ఉపాధి కల్పించాలని కోరారు. మహిళలు ఆసక్తితో 2024/25 ఆర్థిక సంవ త్సరంలో కూడా సేవా సమితి ద్వారా వివిధ కోర్సులను నేర్చుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ అరవింద రావు, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు రీజినల్ అధికారి అనసూయ, సీనియర్ పిఒ కాంతారావు, సింగరేణి సేవా సమితి చీఫ్ డిఎస్ శివకుమార్, ఖాదీ గ్రామ ఉద్యోగ్ ఆఫీసర్ బానోతు నరేష్, సేవా సెక్రటరీ కొట్టే జ్యోతి, శిక్షకురాళ్ళు పాల్గొన్నారు.

## స్కూటీ నుండి పడి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/కాసిపేటః** స్కూటీ అదుపుతప్పి ఒక వ్యక్తి మృతి చెందాడు. ఈ ప్రమాదం మంచిర్యాల జిల్లా కాసిపేట మండల శివారులో గురువారం ఉదయం జరిగింది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కాసిపేట గ్రామానికి చెందిన మృతుడు పెంజర్ల లక్ష్మణ్ (33) గురువారం ఉదయం సొంత పని నిమిత్తం తన ద్విచక్ర వాహనం టిజి 19 1390 నెంబర్ గల వాహనంపై సోమగూడెం వెళ్లి పని ముగించుకుని తిరిగి కాసిపేటకు వస్తుండగా మండల శివారులో స్కూటీ అదుపుతప్పికింద పడ్డాడు. దీంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి పెంజర్ల బాపు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కాసిపేట ఎస్ఐ వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. టూవీలర్ వాహనదారులు, తప్పనిసరి హెల్మెట్ ధరించివాహనాన్ని నడపాలని, అలాగే తమ అమూల్యమైన జీవితాన్ని కాపాడుకోవాలని సూచించారు.

## 26,27 తేదీల్లో గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

**ప్రజాపక్షం/బోథ్ :** రాష్ట్రంలోని ఎస్సి గురుకులంలో ఇంటర్ జూనియర్, ఒకేషనల్ కళాశాలల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 26,27 తేదీల్లో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు బోథ్ గురుకుల వైస్ ప్రిన్సిపల్ రవి కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబందిత రీజియన్ పరిధిలోని బాలికలకు 26 వ తేదిన లక్షటిపేట్‌లో, 27వ తేదీన బాలురకు బెల్లంపల్లిలో సిఓఈ కళాశాలలో స్పాట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ స్పాట్ అడ్మిషన్లు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయని విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.

## ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:** ఏరియాలోని ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్ రి.నం. (1630/1982) కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. గురువారం ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అన్ని ఏరియాల నుండి హాజరైన వైస్ ప్రెసిడెంట్ లు, కమిటీ సభ్యులు జనరల్ సెక్రెటరీగా గంగారపు లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గోడ రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఎస్‌సి, ఎస్‌టి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీలు అరపెల్లి రామచందర్, దామెర ప్రవీణ్, కేంద్ర కార్యదర్శి బాదం వెంకటేష్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ నీలబోయిన కుమార్, మందమరి వైస్ ప్రెసిడెంట్ హరి, ఆర్‌జి 1 సెక్రెటరీ ఉమేందర్, తిరుపతి, శ్రీరాంపూర్ సెక్రెటరీ నాగయ్య, కోశాధికారి చెరిపెల్లి సురేష్, అన్ని గనుల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ ఎంపిఓ గా సిహెచ్ రత్నాకర్ రావు..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఇటీవల,నిర్మల్ జిల్లాలో జరిగిన ఎంపీఓల బదిలీల్లో భాగంగా,ఖానాపూర్ మండల పరిషత్ ఎంపీఓగా,సి.హెచ్.రత్నాకర్ రావు బాధ్యతలు స్వీకారించారు.ఇదివరకు ఇక్కడ పనిచేసిన ఎంపీఓ చంద్రశేఖర్ బదిలీపై ఇబ్రహీంపట్నం వెళ్లడంతో,పెంబి మండలంలో పనిచేస్తున్న,రత్నాకర్ రావు గురువారం ఖానాపూర్ ఎంపిఓ గా బాధ్యతలు స్వీకరించారు.అనంతరం మండలంలోని ఇక్బాల్ పూర్,కొత్త తర్లపాడు,గ్రామపంచాయతీలను సందర్శించి,పరిశుద్ధ కార్యక్రమాలను పరిశీలించారు.ఆయన వెంట గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## నాలుగు గ్రామాలకు కార్యదర్శుల నియామకం

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలంలోని నాలుగు గ్రామ పంచాయితీలకు నూతనంగా గ్రామ కార్యదర్శుల నియామకం జరిగింది. ఇందులో అందుర్ గ్రామ కార్యదర్శిగా మహేష్, దేవుల నాయక్ తాండ కార్యదర్శిగా శ్రీకాంత్, సొనాల గ్రామ కార్యదర్శిగా వెంకట రమణ, పార్డీ(బి) గ్రామ కార్యదర్శి గా శ్రీనివాస్ లను బదిలీ చేయడంతో గురువారం వారు ఎంపిడిఓ కార్యాలయంలో జాయిన్ అయ్యారు. కాగా బాబెర, చింత గూడ, చింతల్ బోరి, ఘన్‌పూర్, గుర్రాల తాండ, కనుగుట్ట, సాకెర గ్రామాలలో కార్యదర్శి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఓపిఎస్ లతో భర్తీ చేసే అవకాశం ఉందని ఎంపిఈఓ జీవన్ రెడ్డి తెలిపారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ



**ప్రజాపక్షం/దండేపల్లి:** దండేపల్లి మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన దప్పు శాంత కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ దండేపల్లి ఆధ్వర్యంలో గురువారం రోజున అంకంమల్ల శోభన, సురేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. రెండు నెలలకు సరిపడా బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చెన్నవేని భాను ప్రసాద్, ప్రధాన కార్యదర్శిలు ఆకుల నవీన లక్ష్మణ్, అల్లంల కుమారస్వామి యాదవ్, ఉపాధ్యక్షురాలు అంకమల్ల శోభన, కోశాధికారి పసుపును సాయిరాం, కార్యదర్శులు నాగుల శ్రీమన్నారాయణ, సంగెం సుజాత, గొల్ల రాజమల్లు, గడి కొప్పుల వినోద్, మంతెన నవీన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

**ప్రజాపక్షం/నేరడిగొండః** గత వారం నుండి ఎడతెరిపిలేని వర్షాలు పడడం వల్ల లోతట్టు ప్రాంతాలైన సేవదాస్ నగర్,పిసరా,అద్దాల తిమ్మాపూర్,చింతగూడ,ప్రాంతాలలో వాంకిడి వాగు ఉధృతంగా పరడం వల్ల,గాజీలి,గాంధారి,ప్రజలకు కడెం వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు ఎవరూ బయటికి రావద్దని ఒకవేళ ఎమర్జెన్సీ ఉన్న స్థానిక అధికారులను సంప్రదించాలని ఎంపీడివో రాజు వీర్ పేర్కొన్నారు.ఎప్పటికప్పుడు ముంపు గ్రామాలను మానిటరింగ్ చేస్తున్నామని అన్నారు.మండలంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ రోడ్డు రవాణా వాగులు దాటలేని వాళ్ళందరూ అత్యవసర సమయాలలో స్థానిక అధికారులకు తెలపాలని అన్నారు.ఆయనతో పాటు ఇన్చార్జి ఎమ్మార్వో మహేష్,ఆర్ఐ నాగవార్,పెద్దులు,ఎంపీఓ లక్ష్మణ్,ఏపీవో వసంతరావు,పంచాయతి సెక్రటరీ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

## నిజయితీ చాటుకున్న కండక్టర్,డ్రైవర్లు...



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిజామాబాద్ నుండి నిర్మల్ వస్తున్న ఆర్టీసీ నిర్మల్ బస్సులో ఒక ప్రయాణికుడు 2 లక్షల రూపాయల బ్యాగు మరిచిపోయి బస్సు దిగి పోయాడని,బ్యాగును గమనించిన డ్రైవర్ తాజోద్దీన్,ఇ.నె !! 850456 కండక్టర్ వై.ఎల్.రాజు ఇ.నె !! 850905 ఆ బ్యాగును బస్ డిపో కు తీసుకువచ్చి,బస్ నంబర్ టిఎస్ 18 జెడ్ 0076 తెరిచి చూడగా డబ్బుల కట్టల ఉన్నాయి.బ్యాగులో ఉన్న సమాచారం ప్రకారం ప్రయాణికుడు సురేష్ ను బస్ డిపోకు పిలిపించి.డ్యూటీ డ్రైవర్ తాజొద్దీన్,కండక్టర్ వై.ఎల్.రాజు అధికారుల సమక్షంలో అందజేశారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్,అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్,సెక్యూరిటీ విజలెన్స్ ఎస్.ఐ.ఎస్.దయానంద్ విజలెన్స్ హెడ్ గార్డ్ ప్రభుదాస్ కిష్టన్న,విజయ్ పాల్గొన్నారు.

## రైతు బజార్లో రెండు షెడ్లు నిర్మాణ పనులకు భూమిపూజ

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** పట్టణంలోని రైతు బజార్లో నూతనంగా రెండు షెడ్లను గురువారం భూమిపూజ చేసినట్లు మునిసిపల్ ఛైర్పర్సన్ లావణ్య మునిసిపల్ కమిషనర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరు రైతులకు ఇబ్బందులు కలగకుండా మరో రెండు షెడ్లను నిర్మిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ రెండు షెడ్ల విలువ సుమారు 30 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న బ్యాంక్ ఉద్యోగికి సన్మానం



**ప్రజాపక్షం / గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు( కేడిసిసిబి) గత నాలుగు సంవత్సరాల నుండి క్యాషియర్‌గా విధులు నిర్వహించి, మండలంలోని ప్రజలందరికి సుపరిచితమైన వ్యక్తిగా బ్యాంకు పనులపై వచ్చే వారికి ఉత్తమమైన సేవలు అందించి బదిలీపై ధర్మారం బ్రాంచ్‌కు వెళ్తున్న బ్యాంక్ ఉద్యోగి కోటే రాజ్ కుమార్‌ను సహోద్యోగులు, పిఎసిఎస్ సిఈవోలు, బ్యాంక్ సిబ్బంది శాలువాతో సన్మానించి వారి సేవలను కొనియాడారు.

## రుణ మాఫీకి రేషన్ కార్డు ప్రామాణికమా...?

✻ రేషన్ కార్డులో పేరు తప్పుతో మాఫీకి బ్రేక్..

✻ మాఫీ చేయాలని అధికారుల చుట్టు ప్రదక్షిణలు

**ప్రజాపక్షం / వెల్గటూర్ :** అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రుణమాఫీలో తమకు మాఫీ రాలేదని కొందరు రైతులు బ్యాంకుల చుట్టు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. ఒక వైపు ప్రభుత్వం ఋణ మాఫీ రేషన్ కార్డు ప్రామాణికం కాదు అని చెప్తున్నా, తమ రేషన్ కార్డులో రైతు పేరు తప్పు పడడంతో రుణ మాఫీకి బ్రేక్ పడింది. మండలంలోని కోటిలింగాల గ్రామానికి చెందిన అడ్డగట్ల రాజయ్య అనే రైతుకు రేషన్ కార్డులో పేరు తప్పుగా నమోదు అవడంతో దాని సవరణకు 2021లోనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. గత ప్రభుత్వం ఫుడ్ సెక్యూరిటి కార్డులో ఎలాంటి మార్పు చేర్పులకు అనుమతి ఇవ్వకపోగా సవరణకు అవకాశం లభించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రైతు రుణ మాఫీకి కుటుంబం ప్రామాణికంగా రేషన్ కార్డు తీసుకోవడంతో అర్హతలు ఉన్నా తనకు రుణ మాఫీ వర్తించకపోవడంతో రైతు లబోదిబోమంటున్నారు. ఇదే విషయమై సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని వివరణ కోరగా, ప్రభుత్వం ప్రకటించిన జీవోలో రేషన్ కార్డులో పేర్లు ఉన్నవారికే వర్తిస్తుందని తెలిపారని, కానీ తాము ప్రకటించిన తేదిల్లోనే రుణం తీసుకున్నప్పటికి గత ప్రభుత్వం తమ పేర్లను తప్పుగా చేర్చడం వలన అది తొలగించి సవరణ కోసం ఏళ్లుగా వేచి చూసినా ఎలాంటి ఆప్షన్ ఇవ్వకపోగా, ఇప్పుడు రుణమాఫీ రాలేదని వాపోయారు. రెక్కాడితే కాని డొక్కాడని తమ లాంటి చిన్న సన్న కారు రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

## టేకుర్తి ఆదర్శ పాఠశాలలో శిక్ష సప్తాహ్ వేడుకలు

**ప్రజాపక్షం/ఇల్లందకుంటః** ఇల్లందకుంట మండలంలోని ఆదర్శ పాఠశాలలో నూతన జాతీయ విద్యా విధానం 2020 ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంధర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహించే శిక్ష సప్తాహ్ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా భిన్నత్వంలో ఏకత్వంలో సూచించే ప్రదర్శనలు, బోనాలు, బతుకమ్మ వేడుకలను ప్రదర్శించారు. జాతీయ సమగ్రతను పెంపొందించే పోస్టర్లు, నినాదాలు తయారు చేసి ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు, పాఠశాల సిబ్బంది, విధ్యార్థులు పాల్గొన్నారు

# పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు...

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** మండలంలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులపరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపుకలెక్టర్ జి వి శ్యాంప్రసాద్‌లాల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన సుల్తానాబాద్ తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళికబద్ధంగా పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధృవీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలన్నారు. మీ సేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వార్డుల్లో మొక్కలు పంపిణీ

**ప్రజాపక్షం/ధర్మపురిః** ధర్మపురి పట్టణంలోని 1,2వ వార్డుల్లో గురువారం మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక మామిడివాడ, గాజువాడ, కుమ్మరివాడల్లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మొక్కలు పంపిణీ చేశారు. నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అయ్యోరి వేణు, నాయకులు సంగి శేఖర్, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు తదితరులు ఉన్నారు.

## డ్రై డే అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/ బుగ్గారం :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో గురువారం రోజున ప్రత్యేకాధికారి పర్యవేక్షణలో డ్రై డే అవగాహన, శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తడి, పొడి చెత్త సేకరణ ఎలా జరగాలి, దాన్ని ఎలా తరలించాలి అనే దానితో పాటు యాంటీ లార్వా స్ప్రే, ఓపెన్ వేల్స్‌లో క్లోరినేషన్ ఎలా చేయాలనే విషయాలపై ఆశా వర్కర్లతో డ్రై డే అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ప్రకాష్, బుగ్గారం మండల ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో అఫ్జల్ మియా, కార్యదర్శి అక్బర్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నృత్య ప్రదర్శనలో రవిత్రాయని ఉత్తమ ప్రతిభ అవార్డు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** బోనాల పండుగ సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతీలో బుధవారవం నిర్వహించిన నృత్య ప్రదర్శనలో పట్టణంలోని దివ్యనగర్ కి చెందిన వడ్డేపల్లి జ్యోతి లోకెందర్ దంపతుల కూతురు రవిత్రాయని ఉత్తమ ప్రతిభ కనబరిచి నాట్య మయూరి అవార్డ్ పొందారు.ఈ సందర్భంగా చిన్నారిని నాట్య గురువు అంజలి రెడ్డి,కాలనీ వాసులు అభినందించారు.

## జోరుగా గుట్కా దందా.....

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** గుట్టు చప్పుడు కాకుండా గట్కా దందా కిరాణం, పాన్ షాప్, లలో యథేచ్ఛగా సాగుతున్నాయి. విచ్చలవిడిగా బస్తాల కొద్ది గుట్కా ప్యాకెట్లు మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, వస్తున్నా సంబంధిత అధికారులు వీటిని నియంత్రించలేకపోతున్నారు, ఏదో ఒక చోట కూడా గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని పోలీస్‌లు, రాష్ట్రంలో గుట్కా విక్రయాల నిషేదం అమలులో ఉన్న పక్క రాష్ట్రం నుండి రావాణా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం, పక్క నిజామాబాద్ జిల్లా, నుండి పెద్ద మొత్తంలోనే కారు లో సంచులో గుట్కా తీసుకొచ్చి మెట్ పల్లి పలు కిరాణా, పాన్ షాప్ లో సప్లై చేస్తున్నారు. గుట్కా పై పూర్తి స్థాయిలో పోలీసుల తనిఖీలు లేకపోవడంతో మాఫియా ఈ దందాను సాగిస్తున్నారు. ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు దీని పై నిఘూ పెంచి సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ముదిరాజ్ కులస్తులను బీసీ డి నుండి బీసీ ఏలోకి చేర్చాలి...



**ప్రజాపక్షం/తలమడుగు :** మండల కేంద్రలోని తహసీల్దార్ కార్యలయంలో గురువారం తలమడుగు మండల ముదిరాజ్,సంక్షేమ సంఘం సభ్యులు ముదిరాజ్ కులస్తులను బీసీ డి నుంచి బీసీ ఏ లో మార్చాలని తహసీల్దార్ రాజ్ మోహన్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం యూత్ ఉపాధ్యక్షుడు బొజ్జ ప్రవీణ్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులు పండ్లు,చేపలు అమ్ముకుంటు జీవనం సాగిస్తున్నారని ముదిరాజ్ కులస్తులు బీసీ డి నుంచి బీసీ ఏ లో చేర్చాలని అన్నారు.అదే యవిధంగా నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ లకు ప్రత్యేక కార్పొరేట్ ఏర్పాటు చెయ్యడం అభినందనీయం అని కానీ నిధులు విడుదల చెయ్యలేదని ముదిరాజ్ కార్పొరేషన్ కు వెయ్యి కోట్లు నిధులు విడుదల చేసి తెలంగాణ రాష్ట్రంలో 12 నుంచి 13 శాతం ఉన్న ముదిరాజ్ లకు 70 శాతం సబ్సిడీ ఇవ్వడం ద్వారా ముదిరాజ్ లు అభివృద్ధి కి తోడ్పాతుంది అని చెరువుల పైన ఇతర కులాలతో పాటు ముదిరాజ్ లకు కూడా రిజర్వేషన్ కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదూరి రము,మోతె శ్రీనివాస్,బైండ్ల గణేష్,బొజ్జ మచ్చందర్,మాదూరి శ్రీనివాస్,పాట్న నర్సయ్య,సిపతి దత్తు,కాకర్ల సతీస్,రాజు, మణికంఠ,సుదర్శన్,రవికాంత్ తదితరులు ఉన్నారు.

## రోగాలు పొంచి ఉన్నాయి.. జర చెత్తను ఎప్పటికప్పుడు తొలగించండి



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల పట్టణంలో వర్షాకాలం కారణంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడం తో జ్వరాలు విస్తరిస్తున్న నేపథ్యంలో మంచిర్యాల మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో మార్కెట్ ఏరియాలో చెత్త తొలిగించక పోవడంతో పేరుకుపోయి రోగాలు పొంచి ఉన్నాయని మార్కెట్ ఏరియా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ప్రధాన రహదారిలో ఏ రోజుకు ఆరోజు చెత్తను తొలిగించాల్సిన అధికారులు నిత్యం రద్దీగా ఉండే మార్కెట్ ఏరియాలో చెత్తను తొలిగించడంలో అలక్ష్యం వహిస్తున్నారని దీని వల్ల చెత్త పేరుకు పోయి ఈగలు, దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడే అవకాశం ఉందని ఈ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మార్కెట్‌లో వ్యాపారాలు సాగించే వారు, నిత్యం పలు అవసరాల నిమిత్తం మంచిర్యాల మార్కెట్‌కు వచ్చే వారికి రోగాలు సోకకుండా ఆ ఏరియాలో ప్రధాన రహదారిపై ఉన్న చెత్తను ఏ రోజుకు ఆ రోజు శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఐఏఎస్ అధికారి దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలి...




**ప్రజాపక్షం/మంథని:** దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారి స్మిత సభర్వాల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటూ దివ్యాంగులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని దివ్యాంగుల నెట్ వర్క్ జిల్లా కన్వీనర్ ఇనుముల సతీష్ డిమాండ్ చేశారు. గురువారం పెద్దపల్లి జిల్లా మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది దివ్యాంగుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాల్సిన ఐఏఎస్ అధికారి అందుకు విరుద్ధంగా దివ్యాంగుల మనోధైర్యాన్ని కోల్పోయే విధంగా సోషల్ మీడియా వేదికైన ట్విట్టర్‌లో మాట్లాడటం బాధాకరమన్నారు. ఐపీఎస్ ఐఎఫెస్‌లో దివ్యాంగులకు సైతం రిజర్వేషన్ కల్పించాలని సూచించాల్సింది పోయి ఐఏఎస్‌లో దివ్యాంగులకు రిజర్వేషన్‌లు ఎందుకని మాట్లాడటం తమను ఎంతో బాధించిందన్నారు. గత ప్రభుత్వంలో కీలక పదవి కొనసాగిన ఆమె అధికార అహంతో ఇలా మాట్లాడటం సరికాదన్నారు. దివ్యాంగులకు ఉన్న హక్కులను కాలరాసే విధంగా స్మిత సబర్వాల్ మాట్లాడిన మాటలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆమె తన మాటలను బేషరతుగా వెనక్కి తీసుకోవడంతో పాటు బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన స్మిత సబర్వాల్‌పై వికలాంగుల చట్టం 2016 సెక్షన్ 92కింద కేసు నమోదు చేసి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దివ్యాంగుల సంఘం నాయకులు దొరగొర్ల శ్రీనివాస్, కొమురోజు సురేష్, వడ్లూరి ఈశ్వరాచారితో పాటు పాల్గొన్నారు.

## వర్షం లోనూ కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు..




**ప్రజాపక్షం/దిలావర్పూర్:** జోరు వర్షంలోను గ్రామం కోసం యువకులు తగ్గేదేలే అంటూ ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం ఆపేవరకు రిలే నిరాహార దీక్షలు ఆపేదె లేదంటూ నినదించారు. రిలే నిరాహార దీక్షలు గురువారానికి రెండువరోజుకు చేరుకుంది. ప్రజా ప్రతినిధులు స్పందించి ఫ్యాక్టరీ నిర్మాణం ఆపేవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట రమాకాంత్, రమణ, రమణ, విజయ్, పవన్‌లు ఉన్నారు.

## జర్నలిస్టులను బెదిరించడం సరికాదు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జర్నలిస్టులను బెదిరించడం సరికాదని నిర్మల్ జర్నలిస్టు యూనియన్ నాయకులు అన్నారు.ఆదిలాబాద్ టీవీ 9 జర్నలిస్టును కొందరు బెదిరించిన నేపథ్యంలో గురువారం రోజున నిర్మల్ జర్నలిస్టు యూనియన్ నాయకులు జిల్లా ఎస్పీ జానకి షర్మిలకు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులను బెదిరిస్తే ఊరుకునేది లేదని,ఎంతటి వారైనా ఉపేక్షించబోమని అన్నారు.జిల్లా ఎస్పీని కలిసిన వారిలో ఎల్రక్టిక్ మీడియా సభ్యులు పోసెట్టి,సత్యనారాయణ,సాయన్న,శ్రీనివాస్,ఆనంద్,సంతోష్,అల్లం నారాయణ,పెండం శ్రీనివాస్,వేణు తదితరులు ఉన్నారు.

## రాజుర ప్రాథమిక పాఠశాలలో సంస్కృతి దినోత్సవ వేడుకలు..

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండలంలోని రాజుర ప్రాథమిక పాఠశాలలో కల్చరర్ డే సంస్కృతి దినోత్సవ వేడుకలు విద్యార్థులతో ఘనంగా జరుపుకున్నారు.ఈ సంరద్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ మాట్లాడుతూ సంస్కృతి దినోత్సవం సందర్భంగా విద్యార్థుతో నృత్యాలు,ఏకపాత్రాభినయం,ఆటలు,పాటలు చేయడం జరిగిందని అలాగే విద్యార్థులకు సంస్కృతి పట్ల అవగాహన విద్యార్థులు ఎలా నడుచుకోవాలి ఎలా ఉండాలి అని తెలియజేస్తూ విద్యార్థులు చదువుతో పాటు ఆయా రంగాల్లో రాణించాలని తదితర సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగభూషణ్,సురేందర్ విద్యావాలంటీర్లు పాల్గొన్నారు.

## బెల్లాల్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కరీంనగర్ ఆర్టీసీ రీజియన్ మేనేజర్ కు వినతి ..

**ప్రజాపక్షం/కడెం :** మండలానికి జగిత్యాల నుండి ఆర్టీసీ బస్సును రాయికల్,బోర్నపల్లి,నరసింగాపూర్,పెద్ద బెల్లల్,చిన్న బెల్లాల్ గ్రామాల గుండా రాకపోకలు పునరుద్ధరించాలని కోరుతూ నేడు కరీంనగర్ బస్సు డిపోలో రీజినల్ మేనేజర్ సుచరిత గారిని నేడు కలిసి సమస్యలను విన్నవించిన రాష్ట్ర బీసీ యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సౌదాని వెంకట రమణ యాదవ్,ఆయా గ్రామాల ప్రజలు వోడ్నాల రాములు,ఎండీ ఇలియాస్,కోడి సృజన్,ఎలకుష్ నరేష్,సౌధని నరేష్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## వైరల్ జ్వరాల పట్ల నిర్లక్ష్యం తగదు..



**ప్రజాపక్షం/నేరడిగొండ :** వర్షాకాలంలో వైరల్ జ్వరాలు విజృంభించే అవకాశం ఉన్నందున వైరల్ జ్వరాల పట్ల నిర్లక్ష్యంగా ఉండకూడదని గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రి ఆరోగ్య సిబ్బందితో గురువారం వాగ్దారిలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఆరోగ్య సిబ్బంది తెలిపారు.వారు.మాట్లాడుతూ మలేరియా,డయేరియా,టైఫాయిడ్,డెంగ్యూ,జ్వరాలు బారిన పడే అవకాశం ఉంది.ఈ జ్వరాల బారిన పడకుండా గ్రామాలలో అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరంలో రోగులకు మందు బిల్లలు అందివ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ ఎంలు,అంగన్వాడీ టీచర్,ఆశావర్కర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరాశపరిచిన బిసిల సంక్షేమ బడ్జెట్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బిసి సంక్షేమాన్ని విస్మరించిందని కరీంనగర్ జిల్లా బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ పేర్కొన్నారు. బిసిలను అణచివేసే ధోరణిలో ప్రతి సారి చిన్న చూపు చూస్తోందని వాపోయారు. జనాభాలో 56 శాతం ఉన్న బిసిలకు ఈ సారి సైతం బడ్జెట్‌లో 2,91,159 కోట్లలో బిసి సంక్షేమానికి 9200 కోట్లు బిసిల సంక్షేమానికి ఏ మేరకు సరిపోతాయని ప్రశ్నించారు. బిసిలకు మొండి చేయి చూపించడం సరికాదన్నారు. అరకొరగా నిధులు కేటాయించి ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి బీసీల సత్తా చూపిస్తామన్నారు.

## విజన్ లేని ప్రగతి నిరోధక బడ్జెట్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాబడి, ఖర్చుల లెక్క పత్రం మాదిరిగా ఉందని బిజెపి సీనియర్ నాయకుడు పి.సుగుణాకర్ రావు అన్నారు. కేటాయింపులు చెప్పడం మినహా లక్ష్యం లేని బడ్జెట్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అభివృద్ధి చేయబోతున్నారు అనే దానిపై ఎలాంటి విజన్ లేని బడ్జెట్ అని విమర్శించారు. యధాస్థితి విధానానికి ఊతమిస్తోందన్నారు. అభివృద్ధి, ఉద్యోగ కల్పన, వివిధ వర్గాల సంక్షేమం, మౌలిక సదుపాయల కల్పన, రాష్ట్ర భవిష్యత్తు గూర్చి విజన్‌లో లేని లెక్కల పట్టి ఈ బడ్జెట్ అని పేర్కొన్నారు. వారు ఇచ్చిన ఎన్నికల హామీలు సైతం తీర్చలేని బడ్జెట్ అన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఎలాంటి విజన్‌లేని ప్రగతి నిరోధక బడ్జెట్ అని పేర్కొన్నారు.

## అన్ని వర్గాలను మోసం చేసిన రాష్ట్ర బడ్జెట్

**ప్రజాపక్షం/కరీంనగర్ప్రతినిధిః**రూ.2.91,159 బడ్జెట్‌లో రైతు భరోసా, దళితబంధు, గొర్రెల పంపిణీ పథకం, మత్స్యకారులకు భరోసా, తదితర పథకాలకు కేటాయింపులే లేవని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని, బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొడదామని చూస్తున్నారని, పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వమని స్పష్టమవుతోందన్నారు. రైతులనే కాదని, కౌలు రైతులు, రైతు కూలీలను సైతం మోసం చేసిందన్నారు. వ్యవసాయ రంగంపై బడ్జెట్ నిరుత్సాపరిచిందన్నారు. ప్రభుత్వానికి పాలసీ లేదని బడ్జెట్ చూస్తే అర్ధమవుతోందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, పారిశ్రామిక, ఐటి, పేద వర్గాలకు సంబంధించిన వాటిపై పాలసీలు ఏంటి? అనే ఏ ఒక్కదానిపై స్పష్టత లేదన్నారు. కొత్త సంక్షేమ పథకాలు సైతం లేవన్నారు. కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఇస్తారో ఇవ్వరో దానిపై స్పష్టత లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతును పొగిడినట్లే పొగిడి వెన్ను పొడిచిందన్నారు. ధాన్యం కొనుగోలు, విద్యుత్, నీటి సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమయ్యిందన్నారు. గురువారం అసెంబ్లీలో ఆర్థిక ప్రసంగం రాజకీయ ప్రసంగంలా ఉందన్నారు.

## గిరిజన హామీలకు తిలోదకాలిచ్చిన బడ్జెట్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులకు ఇచ్చిన హామీలన్నింటినీ 100 రోజుల్లో అమలు చేస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి బడ్జెట్‌లో ఒక్క హామీకి సైతం నిధులు కేటాయించకుండా గిరిజనులను మోసం చేసిందని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమా సాహెబ్ విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్, మ్యానిఫెస్టోలలో గిరిజనులకు 15 రకాల హామీలు ఇచ్చిందన్నారు. హామీలలో కొన్నింటినైనా అమలు చేయడానికి ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని ఎంతో ఆశతో ఎదురుచూసిన గిరిజనులకు గుండా సున్నా ఇచ్చి ద్రోహం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా ఏమీ లేదని నిరూపించిందన్నారు. ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో గిరిజిస సంక్షేమానికి 17,056 కోట్లు కేటాయించామని గొప్పగా చెప్పడం వాస్తవం కాదన్నారు. గిరిజన సంక్షేమానికి ప్రగతి పద్దులో వాస్తవ కేటాయింపులు 14457 మాత్రమేనని తెలిపారు. సబ్‌ప్లాన్ నిధుల్లో ఇతర శాఖలో కేటాయించిన వాటిని గిరిజన సంక్షేమ శాఖలో కలిపి పెంచానమి చెప్పి అంకెల గారెడీకి పాల్పడిందన్నారు. బడ్జెట్‌లో గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయించాల్సిన సబ్ ప్లాన్ నిధుల కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మొత్తం రాష్ట్ర రెవెన్యూ వ్యయం 220945 లక్షల కోట్లలో గిరిజన జనాభా నిష్పత్తి 10 శాతం ప్రకారం 22 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా గిరిజన సంక్షేమానికి కేవలం 17056 కోట్లు మాత్రమే కేటాయించడం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడడమేనన్నారు. ట్రైకార్ సంస్థ ద్వారా గిరిజనులందరికీ 90 శాతం సబ్సిడీతో రుణాలు అందిస్తామన్న ప్రభుత్వం గత ప్రభుత్వం కేటాయించిన 426 కోట్లలో తగ్గించి ఈ ప్రభుత్వం బడ్జెట్‌ఓ 300 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. గిరిజనులకు ప్రత్యేకంగా హక్కుల కమిషన్ ఏర్పాటు వంటి హామీలపై కనీస గ్యారెంటీ ఇవ్వకుండా గిరిజనులను మోసం చేసిందన్నారు.

## ఉపాధి కల్పించి ఆదుకోవాలి




**ప్రజాపక్షం/గంగాధరః** గంగాధర మండలంలోని గర్షకుర్తి గ్రామంలో చేనేత కార్మికులకు ప్రభుత్వం పని కల్పించాలంటూ గురువారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కార్మిక నాయకులు గడ్డం నారాయణ మాట్లాడుతూ రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితిలో కొన్ని నెలల నుంచి ఉపాధి లేక గర్షకుర్తిలో వస్త్ర పరిశ్రమ సంక్షోభంఓ కూరుకుపోయిందన్నారు. కార్మికుల బతుకులు ఆకలితో అలమటిస్తూ రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే గతంలో మాదిరిగా నేతన్నలు ఆత్మహత్యలకు దారి తీసే పరిస్థితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం ఉపాధి కల్పించి బతుకమ్మ చీరలను ఉత్పత్తి చేయించిందన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే సత్యం చొరవ తీసుకుని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కరించే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అలువాల శ్రీశైలం, చిందం శ్రీనివాస్, శ్యామల శంకర్, అలువాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన మిత్రుడి కుటుంబానికి రూ.30వేల ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/చిగురుమామిడిః** చిన్ననాటి స్నేహితుడు అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే సదుద్దేశ్యంతో బాల్యమిత్రులంతా కలిసి ఆర్థిక సాయం అందజేసిన సంఘటన చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన కందుకూరి యాదగిరి (36) జీవనోపాధికై హైదరాబాద్‌లోని ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో కిడ్నీ సంబంధిత వ్యాధికి గురై ఇటీవల మరణించాడు. తన 2002 పదవ తరగతి బ్యాచ్ బాల్యమిత్రులంతా కలిసి రూ.30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని యాదగిరి కుటుంబ సభ్యులకు అందజేశారు. చిన్న వయస్సులో తండ్రిని కోల్పోయిన యాదగిరి కుమారులను చూసి చలించిపోయారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జక్కుల బాబు, ముంజ ప్రకాష్, పోతరాజు మునీందర్, ములుపాల నరసయ్య, ములపాల శ్రీనివాస్, దొబ్బల కిరణ్ కుమార్, తుంగ సదానందం పాల్గొన్నారు.

## జనాభా దామాషా ప్రకారం కేటాయింపులు లేవు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టు విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జనాభా దామాషా ప్రకారం కేటాయింపులు లేవని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ అన్నారు. దళితులు 18 శాతం ఉండగా 18 శాతం నిధులు కేటాయింపులు చేయాల్సి ఉండగా 28274 కోట్లు కేటాయించారన్నారు. మొత్తం బడ్జెట్‌లో కేవలం 14.86 శాతం నిధులు మాత్రమే కేటాయించారని, ఆ కేటాయింపులు ఖర్చుకు నోచుకోవట్లేదని విమర్శించారు. రాష్ట్రంలో 18 శాతం ఉన్న దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి మౌళిక సంక్షేమానికి ఖర్చు పెట్టగలిగితే దళితులకు కొంత ఊరట లభిస్తుందన్నారు. పాలకులు అంకెలు పెంచుతూ అమలులో వివక్ష పాటిస్తున్నట్లు చెప్పారు. బడ్జెట్‌లో అంకెలు పెరిగితే బ్రతుకులు మారవని, అవి దళితుల సంక్షేమానికి ఖర్చు పెట్టాలన్నారు. సాంఘిక సంక్షేమం కింద 33124 కోట్లు కేటాయించారని చెప్పారు. రాష్ట్రంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. దళితుల బడ్జెట్ దళితుల మౌలిక సంక్షేమానికి ఖర్చు పెట్టాలంటే ఒక నోడల ఆఫీసర్‌ను నియమించాలన్నారు. నిరంతర తనిఖీ అమలు పర్యవేక్షణ జరిగితే ఎంతో కొంత దళితుల సంక్షేమానికి తోడ్పడుతుందన్నారు. దళితుల భూమి, పారిశ్రామిక అభివృద్ధి, పక్కా గృహాలు, విద్యా, వైద్య సౌకర్యాలు మంచినీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు, రహదారులు వంటి సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు స్థానంలో అంబేద్కర్ బందు పెట్టి 12 లక్షలకు పెంచి ఇస్తామని చెప్పినా నయాపైసా కేటాయించలేదన్నారు. బడ్జెట్‌లో కేటాయించిన ప్రతిపైసా చిత్తశుద్ధితో దళిత సంక్షేమానికి ఖర్చు చేయాలని , రాజకీయాలకతీతంగా పారదర్శకంగా ప్రతి పైస ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.

## గ్రంథాలయానికి పది స్టడీ కుర్చీలు వితరణ



**ప్రజాపక్షం/చొప్పదండిః** చొప్పదండి మండలం పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చీపెల్లి గంగయ్య, చీపెల్లి శ్రీనివాస్‌లు వారి తల్లి కీర్తి శేషులు చీపెల్లి లచ్చమ్మ స్మారకార్ధం చొప్పదండి పట్టణ గ్రంథాలయానికి పది స్టడీ చైర్స్, పది స్టడీ ప్యాడ్స్ వితరణ చేశారు. ఈ సంధర్భంగా దాతలు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్దమవుతున్న అభ్యర్థులకు వారి సౌకర్యార్థం వితరణ చేసినట్లు తెలిపారు. గ్రంథాలయం అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సంధర్భంగా దాతలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ నిర్వాహకులు బాగోదు కిషన్, మలుమూరి రమేష్, అంజలి, చీపెల్లి నరేష్, అజయ్, గంగరాజు, తమ్ముడి రంజిత్ తదితరులున్నారు.

## నూతన ఎస్ఐ బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/పెగడపల్లిః** జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి నూతన ఎస్ఐగా సిహెచ్. రవి కిరణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ రామకృష్ణను సిసిఎస్‌కు బదిలీ చేయగా ఆదిలాబాద్ జిల్లా నుంచి బదిలీపై పెగడపల్లికి వచ్చిన నూతన ఎస్ఐ రవి కిరణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం, అక్రమ ఇసుక రవాణాను అరికట్టుటకు కృషి చేస్తానని, గంజాయి సరఫరా నిర్మూలనకు కృషి చేస్తానని, గంజాయిని సరఫరా చేసిన వారిపై, అమ్మిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## గార్డియన్ స్కూల్‌లో ఘనంగా బోనాలు

**ప్రజాపక్షం/జమ్మికుంటః** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో సాహితి ఫౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారం లస్కర్ బోనాలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మహంకాళి అమ్మవారి చిత్రపటానికి పూలు పండ్లు సమర్పించి మట్టిపాత్రలతో బోనం తయారు చేసి నైవేద్యాన్ని సమర్పించారు. పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ సాంప్రదాయాలను తెలియపరిచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్, ఉపాధ్యాయ బృందం, విధ్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అపవిత్రం ...



**ప్రజాపక్షం/బాసర్ ః** చదువు నేర్పిన సరస్వతి గుడిని అపవిత్రం చేసి ఇలా మార్చడం మీకు తగునా...?చదువుకుంటున్న పిల్లలను వారి బంగారు భవిష్యత్తుకు అడ్డుపడుతున్న అల్లరి మూకలు,అసాంఘిక శక్తులు చేస్తున్న ఆకతాయి తనాలతో చదువుతున్న పిల్లలు నానా ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వ పాఠశాలలో మద్యం సేవించి గుట్కాటను వేసి పాఠశాలలో మద్యం సేవించి గుట్కాలను వేసి పాఠశాలను అపరిశుభ్రంగా మారుస్తున్నారు.అలాంటి సంఘటన నిర్మల్ జిల్లాలోని బాసర్ మండలంలోని కీర్గుల్ (బి) గ్రామంలో ప్రభుత్వ పాఠశాల తో పాటు అంగన్వాడి కేంద్రంలో చోటుచేసుకుంది.వరుసగా సెలవులు రావడంతో గ్రామంలోని కొందరు యువకులు పాఠశాల లోనికి వచ్చి మద్యం సేవించి,సిగరెట్లు తాగి,గుట్కా పాన్లను వేసుకొని పాఠశాల గదుల బండలపై గోడలపూ ఉమ్మి వేశారు.దీనితో ఇప్పటికే రెండు,మూడు పర్యాయాలు ఇలాంటి సంఘటనలు జరగడంతో విద్యార్థులు చదువుపై ఆసక్తి చూపలేకపోతున్నారు.అందువలన ప్రభుత్వ పాఠశాలను అపరిశుభ్రం చేస్తు,అసాంఘిక కార్యక్రమాలకు మీకు ఇది తగువా అంటూ విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థులు చేస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నప్పటికీ ఇలాంటి వారివల్ల పాఠశాల దుస్థితి ఘోరంగా తయారవుతుంది.